VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
శనివారం 16 మార్చి 2024
సంపుటి.01 సంచిక.212



# కవిత అరెస్టు



సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, భారాస ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శుక్రవారం అరెస్ట్ చేసింది.

**ఢిల్లీ మద్యం కేసులో కీలక పరిణామం**

**మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకున్న ఈడీ**

**రూ.100 కోట్ల హవాలా లావాదేవీలపై విచారణ**

**అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలమే కీలకం**

- మరికొన్ని గంటల్లో వెలువడనున్న లోక్‌సభ షెడ్యూల్
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు
- రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కలకలం
- ప్రధాని హైదరాబాద్‌లో ఉండగా చోటు చేసుకున్న పరిణామంతో ఉత్కంఠ
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను నైతికంగా దెబ్బతీసేందుకేనన్న విమర్శలు

## నిందితురాలి సోదరుడినని...

ఈడీ అధికారులు నిర్వహించిన పంచనామాలో పరోక్షంగా కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. 'సాయంత్రం 6 గంటల సమయంలో నిందితురాలి సోదరుడినని, లాయర్లమని చెబుతూ దాదాపు 20 మంది బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించారు. మా విధులకు ఆటంకం కలిగించారు' అని పంచనామాలో పేర్కొన్నారు.

2 లో

## కోర్టులోనే తేల్చుకుంటాం
## కవిత న్యాయవాదులు

కవితపై కఠిన చర్యలు తీసుకోమని స్వయంగా ఈడీనే న్యాయస్థానంలో అఫిడవిట్ ఇచ్చి, ఇప్పుడు అదే దాన్ని ఉల్లంఘించిందని కవిత న్యాయవాదులు చెబుతున్నారు. ఈడీ అధికారులు మాత్రం దాన్ని ఖండిస్తున్నారు. అప్పట్లో సమన్లు వాయిదా వేస్తామని మాత్రమే చెప్పామని, అందులో అరెస్టు ప్రస్తావన లేదన్నది వారి వాదన. ఈ విషయాన్ని సుప్రీంకోర్టులోనే తేల్చుకుంటామని కవిత న్యాయవాదులు చెబుతున్నారు.

## నేడు మోగనున్న ఎన్నికల నగారా..!

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ..




**షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం**

**షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు**

**న్యూఢిల్లీ**: సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతోపాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు.



## ఈడీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు చుక్కెదురు

2 లో

## యడ్యూరప్పపై లైంగిక దాడి కేసు.. దర్యాప్తును సీఐడీకి అప్పగింత



2 లో

## ఈసారి కేరళలో రెండంకెల సీట్లు గెలుచుకుంటాం

**ఆశాభావం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ**



**కేరళ:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేరళలో ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రధాని మోడీ ఎన్డీఏ కూటమి పక్షాన కేరళలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మోడీ మాట్లాడారు. అవినీతి, అసమర్థ ప్రభుత్వాల వల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రధాని విమర్శించారు. ఈసారి కేరళలో కమలం వికసించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేరళలోని వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. అవినీతి, అసమర్థతతో కొట్టుమిట్టాడుతున్న ఆయా ప్రభుత్వాల హయాంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు పోతేనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రధాని చెప్పుకొచ్చారు. గత ఎన్నికల్లో కేరళ ప్రజలు బీజేపీకి రెండంకెల ఓట్ల శాతమే మద్దతు తెలిపారని.. వచ్చే ఎన్నికల్లో మాత్రం రెండంకెల సీట్లు అందించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్రమంగా క్షీణిస్తున్నాయని మోడీ విమర్శించారు. ప్రధాని మోడీ గత కొద్ది రోజులుగా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలతో అన్ని ప్రాంతాలను కవర్ చేస్తున్నారు. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం చుట్టారు. ఇంకొన్ని చోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇప్పటికే రెండు విడతలుగా బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. తొలి విడతలో 195 మందితో కూడిన జాబితాను విడుదల చేసింది. రెండో జాబితాలో 72 మంది అభ్యర్థులను వెల్లడించింది. మూడో జాబితాను కూడా త్వరలోనే బీజేపీ విడుదల చేయనుంది. ఇందుకోసం బీజేపీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇదిలా ఉంటే ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు చెందిన ముఖ్య నేతలంతా బీజేపీ గూటికి చేరుతున్నారు.

# కాంగ్రెస్‌లోకి భారాస ఎంపీ పసునూరి

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల నగారా మోగడానికి ముందే కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ ఉద్ధృతం చేసింది. విపక్ష పార్టీల్లో బలమైన నాయకులు, అసంతృప్తులను తమవైపు తిప్పుకోవడంపై దృష్టి సారించింది. భారాసకు చెందిన వరంగల్ సిటింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం కాగా.. ఖైరతాబాద్ భారాస ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. వీరిద్దరూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఎంపీ దయాకర్ ఆ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వరంగల్ జిల్లాకు చెందిన మరో మంత్రి కొండా సురేఖతో కలిసి సీఎంను కలిసి చర్చించారు. మరోవైపు భాజపాకు చెందిన మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆ వెంటనే జితేందర్‌రెడ్డిని దిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా, రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారు (క్రీడా వ్యవహారాలు)గా నియమిస్తూ సాధారణ పరిపాలనాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**నడ్డాకు లేఖ.. కుమారుడితో కలిసి రాక**



మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి కుమారుడు మిథున్‌కుమార్‌రెడ్డి, అనుచరులతో వచ్చి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సీఎం రేవంత్ ఆయనకు సూచించారు. అంతకుముందే జితేందర్‌రెడ్డి భాజపాకు రాజీనామా చేసి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ పంపారు. భాజపాకు రాజీనామా ఎందుకు చేశారనే కారణాలను అందులో వివరించారు. బండి సంజయ్ నేతృత్వంలో భాజపా రాష్ట్రమంతా బలపడిందని, ఆయనను మార్చిన తరవాత పార్టీ బాగా దెబ్బతిందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 25 సీట్లు గెలవాల్సిన భాజపా 8కే పరిమితమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పార్టీ టికెట్లను ఇటీవల భాజపాలో చేరినవారికి ఇచ్చారని.. పార్టీ పనితీరుపై తన అభిప్రాయాలను పలుమార్లు అనేక వేదికల ద్వారా తెలిపానని గుర్తుచేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మహబూబ్‌నగర్ స్థానం నుంచి పోటీచేస్తున్న వంశీచంద్‌రెడ్డి కూడా సీఎం నివాసానికి తన అనుచరులతో వచ్చి జితేందర్‌రెడ్డి చేరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుమందు శుక్రవారం జితేందర్‌రెడ్డిని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు.

**కాంగ్రెస్‌లో కార్యకర్తగా కొనసాగుతా: పసునూరి**

వరంగల్: భారాస సిటింగ్ ఎంపీనైన తనకు టికెట్ ఇవ్వకపోవడం బాధ కలిగించిందని అందుకే తాను పార్టీ మారేందుకు సిద్ధమయ్యానని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి కలిసిన నేపథ్యంలో 'ఈనాడు'తో మాట్లాడుతూ భారాస నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచిన తనను విస్మరించారని.. ఉద్యమంలో పనిచేసిన లేదా సీనియర్ నేతలకు టికెట్ ఇచ్చినా తాను వ్యతిరేకించేవాడిని కాదన్నారు. కాంగ్రెస్ టికెట్‌పై తనకెలాంటి హామీ ఇవ్వలేదని, ఏ పదవి ఇవ్వకున్నా పార్టీలో సాధారణ కార్యకర్తలా కొనసాగుతానని చెప్పారు.

# బిఎల్ఎఫ్ అభ్యర్థుల తోలి జాబిత విడుదల.

**మతోన్మాద, ఫాసిస్టు బిజెపి ని ఒడించడమే సామాజిక, వామపక్ష శక్తుల కర్తవ్యం కావాలి.**

**యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్.**

**తెలంగాణలో బిఎల్ఎఫ్ తోనే ప్రత్యామ్నాయ రాజకీయం.**

**బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్.**



**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, మార్చి 15:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిఎల్ఎఫ్ పోటీచేసే ఐదు స్థానాల అభ్యర్థుల తోలి జాబితాను శుక్రవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని ఓంకార్ భవన్ లో యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్, బి ఎల్ ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్స్ దండి వెంకట్, వనం సుధాకర్, కే.పర్వతాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. సిద్ధిరాములు, వస్కుల మట్టయ్య విడుదల చేశారు.

ఈ సందర్భంగా యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకర అంశం మతోన్మాదం, పాసిజమని ఇది బిజెపి పాలిస్తున్న ఈ పది సంవత్సరాలలో మరింత బలపడిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించడమే సామాజిక, వామపక్ష శక్తుల తక్షణ కర్తవ్యం అని అన్నారు. నేడు వామపక్ష, సామాజిక శక్తుల చైతన్య కార్యక్రమాలు బలహీనత వలన దేశంలో మతోన్మాదం ఫాసిస్టు విధానాలతో ప్రజలను విచ్ఛిన్నం చేసే పాలకులు పుట్టు కొస్తున్నారని అన్నారు. దేశంలో మతం కులం పేరుతోనే కాకుండా ఆర్థిక విధానాలతో ప్రజలను దీనస్థితి కూడా చేరుస్తున్నారని ఆరోపించారు. ఈ పది సంవత్సరాలలో బిజెపి యొక్క మత ఆర్థిక విధానాలను బలపరిచిన రాజకీయ పార్టీలు కూడా ప్రజలను దేశాన్ని విభజించు పాలించనే విధంగా ఉన్నాయని బిజెపి దాని బలపరిచే పార్టీల విధానాలను రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎండ కట్టాలని ప్రజలను చైతన్యం చేసే సామాజిక వామపక్ష శక్తుల కర్తవ్యం మరింత కొనసాగాలని పిలుపునిచ్చారు. తదనంతరం బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తోనే రాజకీయ ప్రత్యామ్నాయం అని అన్నారు. పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో అగ్రవర్ణాల ఆధిపత్యానికి ప్రజల ఆకాంక్షను అంటగట్టిందని ఆరోపించారు. సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాల నుండి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలను దూరం పెట్టిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్ మతోన్మాద సంస్థలను బలపరుస్తూ పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే విధానాలను ప్రవేశపెట్టి మనుధర్మ విధానాన్ని బలపరుచుకొని దేశాన్ని పరిపాలించడానికి ప్రయత్నం చేస్తుందని అంత దుర్మార్గపు బిజెపితో పాటు సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ ను కూడా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన ప్రజానీకం ఓడించి బిఎల్ఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని తెలియజేశారు. దేశంలో రాష్ట్రంలో దోపిడి రహిత సమాజం, అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే మార్క్స్, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలు బలపరచాలని కోరినారు. ఈ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మొదటి విడతగా బిఎల్ఎఫ్ అభ్యర్థులు పోటీ చేసే 5 స్థానాలను ముందుగా ప్రకటిస్తున్నామని మిగతా స్థానాలను త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(య రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్స్ నూనె వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు, మారోజు సునీల్, వడ్ల సాయి కృష్ణ, లింగస్వామి గౌడ్, వివిధ జిల్లాల నుండి హాజరైన బిఎల్ఎఫ్ శ్రేణులు పాల్గొన్నారు.

బిఎల్ఎఫ్ తొలి జాబితా

1. భువనగిరి – నూనె వెంకటస్వామి (ప్రజా పోరాట సమితి)
2. నల్గొండ – మస్కుల మట్టయ్య ఎంసిపిఐ(యు)
3. చేవెళ్ల – వనం సుధాకర్ ఎంసిపిఐ(యు)
4. నిజామాబాద్ – అబ్బగానీ అశోక్ గౌడ్ (బహుజన లెఫ్ట్ పార్టీ)
5. జహీరాబాద్ – వడ్ల సాయి కృష్ణ (బహుజన లెఫ్ట్ పార్టీ)

(తొలి జాబితాలో బిఎల్ఎఫ్ 5 పార్లమెంట్ అభ్యర్థులు).

## కాళేశ్వరం కుంగుతుంటే రెండే పిల్లర్లు కూలాయంటావా?

**కరీంనగర్:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కరీంనగర్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ లో రెండే పిల్లర్లు కుంగాయాని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మొన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. కాంగ్రెస్ వస్తే..కరువు వస్తుందని అనడం దారుణం.. కేసీఆర్‌కు అవగాహన లేదు.. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం.. బుద్ధి జ్ఞానం ఉన్నోడు ఎవడూ..మా వల్ల కరువు వచ్చిందని అనడని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్ల కింద ఇసుక జారిపోతే బ్రహ్మాండం బద్దలైనట్లు ప్రచారం చేస్తున్నారని కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కదనభేరి సభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. మొత్తం కాళేశ్వరం సర్వనాశనం అయినా కెసిఆర్‌లో చలనం రాదన్నారు. కెసిఆర్ తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ రంగంలో మరింత ముందుకు పోవాలని రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సాంకేతిక విప్లవాన్ని వ్యవసాయంలో సృష్టించాలని డిగ్రీ వ్యవసాయ విద్యార్థులకు సూచించారు. నిరుద్యోగం పెరిగి అందరూ వ్యవసాయం వైపు చూడాల్సి వస్తుందని, వ్యవసాయంలో ఆర్థికంగా మరింత ఎదగాలని, రైతే దేశానికి వెన్నెముక అని, మహిళలుగా క్షేత్ర స్థాయిలో మరింత రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్ మండలంలోని ముగ్ధుంపూర్ గ్రామంలో 3 కోట్ల రూపాయలతో వెనకబడిన తరగతుల నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల వ్యవసాయ బాలికల డిగ్రీ కళాశాల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండురు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు శంఖుస్థాపన చేశారు. వ్యవసాయ డిగ్రీ కాలేజీ విద్యార్థినులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. కాలేజీని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంజూరు చేయించారని, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, ఇక్కడ డంప్ యార్డు ఉండేదని, కాలేజీ నిర్మిస్తున్నామని, ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ఇది అవసరమని, వ్యవసాయ కాలేజీలో వినూత్న పద్దతులు రావాలని పిలుపునిచ్చారు. కాలేజీ దారికి సహకరించాలని, ఆ తరువాతనే పని ప్రారంభించాలని, అగ్రికల్చర్ రైతు బిడ్డగా ఇక్కడికి కాలేజీ రావడం సంతోషంగా ఉందని, మార్క్‌ఫెడ్ చైర్మన్ గా చేసానని, వ్యవసాయం మీద అవగాహన ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అగ్రికల్చర్ మహిళా కాలేజీలో చదివే విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. నాలెడ్జ్ లేకుండా చదివితే లాభం లేదని, ఫీల్డ్ ఎక్స్ పీరియన్స్ ఉండాలని, వ్యవసాయం మీద అవగాహన ఉండాలని, తక్కువ నీళ్లతో పంటను పండించే పద్ధతులుతో వినూత్న వ్యవసాయాన్ని సృష్టించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు, వ్యవసాయ విద్యార్థులు మారాలని పొన్నం సూచించారు. ఇక్కడ చదువుకొని రైతులకు ఎంతగానో ఉపయోగపడాలని, సెప్టెంబర్ లో వర్షాలు లేకపోవడంతోనే కరువు ఏర్పడిందని, దానికి ఎవరు బాధ్యులు కాదని, కొంత మంది కాంగ్రెస్ కరువు తెచ్చింది అనడం సబబం కాదని హితువు పలికారు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెచ్చిన కరువు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి సైదులు, జడ్పిటిసి, ఎంపిటిసి ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో మోసాలు సైతం పెరుగుతున్నాయి.

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



**వేగుచుక్క న్యూస్,కామారెడ్డి, మార్చి 15:**

సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోవడం, కృత్రిమ మేధస్సు (ఆర్టీఫిషల్ ఇంటెలిజెన్స్) వల్ల స్వతహాగా ఆలోచించే విధానం సన్నగిల్లడంతో పాటు మోసాలు ఎక్కువగా జరిగే అవకాశముందని, అవసరం మేర సాంకేతికతను వినియోగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆన్ లైన్ లో గ్యాంబ్లింగ్ వంటి వివిధ యాప్ ల ద్వారా కుటుంబాలు నాశనమవుతూ, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని, యువత అప్రమత్తంగా యాప్ లను ఉపయోగించాలని హితవు చెప్పారు. దైనందిన జీవితంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్, మాలి లెవెల్ మార్కెటింగ్, ఈ-కామర్స్, తదితర విధానాల ద్వారా వస్తువులు కొనుగోలు చేసి మోసపోతున్న వినియోగదారుల రక్షణకు ప్రభుత్వం 2019 లో వినియోగదారుల రక్షణ చట్టం తెచ్చిందని అన్నారు. ప్రధానంగా తూనికలు,కోలతలలో మోసాలు, కల్తీ , నాణ్యత లేని వస్తువులు, విక్రయించడం బ్లాక్ మార్కెటింగ్ చేసి అధిక ధరలకు విక్రయిచడం వల్ల మోసపోతున్నారని అన్నారు. ఈ చట్టం ద్వారా నష్టపోతే పరిహారం పొందే హక్కుతో పాటు వస్తువు ఎంపిక చేసుకునే హక్కు, భద్రత, సమాచారం, విద్య, ఆరోగ్య హక్కులు పొందవచ్చని అన్నారు. వినియోగదారుడు వస్తువు కొనేముందు నాణ్యత, ఎక్స్పైరీ తేదీ, గరిష్ట ధర, వంటివి పరిశీలించి రసీదు తీసుకోవాలని సూచించారు.



డీఎస్ ఓ మల్లికార్జున్ బాబు, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత, ఉద్యానవన అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ నేడు తినే ఆహారం తో పాటు ప్రతి వస్తువు కల్తీ అగుచున్నదని, కొన్ని చిట్కాలు పాటిస్తే నకిలీవో కావో తెలుసుకొని అప్రమత్తం కావచ్చని అన్నారు.నేడు గూగుల్, మోనోపాలీగా ఆన్ లైన్ రంగాన్ని శాసిస్తున్నాడని, మన ప్రభుత్వం రూపొందించిన %ాచీణజ% ప్లాట్ ఫారం, %ఝతీసఱ% యాప్ ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా అందరు మన దేశ ఉత్పత్తులను ఉపయోగిస్తే డాలరుతో సమానంగా మన రూపాయి వృద్ధిచెంది దేశం ఎంతో పురోగమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బావయ్య, పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు రఘునందన్, సహాయ పౌర సరఫరాల అధికారి నిత్యానందం, వినియోగదారుల ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు. ,

# ఎమ్మెల్సీ కవితకు ఈడి షాక్

**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఇంటిపై ఐటీ, ఈడీ సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ నుంచి కవిత నివాసానికి వచ్చిన 10 మంది అధికారుల బృందం ఈ సోదాలు చేపట్టింది. ఐటీ, ఈడీ అధికారులతో కలిసి జాయింట్‌గా.. మొత్తం నాలుగు టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు కవిత నివాసం ముందు భారీగా పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు.. పెద్ద ఎత్తున కవిత ఇంటికి చేరుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఈ సోదాలతో బీఆర్ఎస్‌లో ఒకింత ఆందోళన మొదలైంది. కాగా.. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత నిందితురాలుగా ఉన్న విషయం తెలిసిందే. పలుమార్లు విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ ఈ మధ్య హాజరుకాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు షాక్ తగిలింది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులతో కలిసి ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు మహిళా అధికారులతో సహా 10 మంది అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. కవితతో పాటు ఆమె భర్త వ్యాపారాలపైనా ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇంట్లోకి ఎవరినీ అనుమతించడం లేదు. ఈ క్రమంలో కవిత రెండు ఫోన్లను అధికారులు సీజ్ చేశారు. ఆమె స్టేట్‌మెంట్ ను రికార్డు చేసినట్లు సమాచారం. మరోవైపు, కవిత నివాసం దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కవిత ఇంటికి చేరుకున్న ఈడీ అధికారులు దాదాపుగా మూడు గంటల పాటు సోదాలు చేపట్టారు. ఇంట్లోనే కవితో పాటుగా ఆమె భర్త అనిల్ ఉన్నారు. సుప్రీంకోర్టులో కేసు ఉన్నా.. సోదాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు కవిత న్యాయవాది సోమా భరత్. కవితను కలవడానికి వెళ్తే లోపలికి అనుమతించట్లేదని చెప్పారు. సోదాలు ముగిసిన తర్వాత కవితను కలవండని ఈడీ అధికారులు తనకు సూచించినట్లుగా వెల్లడించారు. సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ విచారణను ఈడీ పట్టించుకోదా తీర్పు వచ్చేదాకా ఎలాంటి చర్యలు ఉండవని గతంలో ఈడీ హామీ ఇచ్చింది. ఈ టైంలో ఈ సోదాలు ఎందుకని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెను అరెస్ట్ చేసే అవకాశం లేదన్నారు. కవిత ఇంట బయటే సోమ భరత్ వెయిట్ చేస్తున్నారు. మరోవైపు సోదాలు జరుగుతున్నంత సేపు ఇంట్లోకి ఎవరిని అనుమతించవద్దని సీఆర్పీఎఫ్ జవాన్లకు ఈడీ అధికారులు చెప్పారు. ఇదిలావుంటే కవిత ఇంట్లో సోదాల నేపథ్యంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్.. కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్ కుమార్, ప్రశాంత్ రెడ్డితో కీలక భేటీ నిర్వహించారు. ఆమెను ఈడీ అరెస్ట్ చేస్తే న్యాయపరంగా ఎలా ముందుకెళ్లాలనే విషయమై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. అయితే తనపై ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆదేశించారని కోరుతూ ఆమె సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టనుంది. మద్యం కేసులో కవిత గతేడాది మార్చిలో ఈడీ ఎదుట చాలాసార్లు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సిబిఐ ఆమెను సాక్షిగా విచారించింది. తాజాగా కవితను లిక్కర్ స్కామ్ లో నిందితురాలిగా పేర్కొంటూ సిబిఐ నోటీసులు జారీ చేసింది. సీఆర్‌పీసీ 41ఏ కింద విచారణకు హాజరు కావాల్సిందిగా ఆమెకు సమన్లు వచ్చాయి. దీంతో కవిత మళ్లీ సిబిఐ, ఈడీ ఎదుట హాజరుకావాలా వద్దా అనే అంశంపై నేడు సుప్రీంకోర్టులో జరగనున్న విచారణ కీలకంగా మారనుంది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సిఎం, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ ఇటీవల వరుసగా సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈకేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా అరెస్టయ్యారు.

# కవిత అరెస్టు

హైదరాబాద్: సంచలనం సృష్టించిన దిల్లీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, భారాస ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శుక్రవారం అరెస్ట్ చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద సాయంత్రం 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ ప్రకటించారు. దిల్లీ నుంచి మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి చేరుకున్న 12 మంది సభ్యుల ఈడీ బృందం సుమారు 4 గంటలపాటు ఇంట్లోనే ఉండటంతో ఉత్కంఠ నెలకొంది. ఆ సమయంలో కవిత ఇంట్లోనే ఉండగా.. ఆమె నివాసానికి భారాస శ్రేణులు పెద్దఎత్తున చేరుకొన్నారు. ఈ నేపథ్యంలో గతంలో మాదిరిగానే కవితకు నోటీస్ జారీ చేస్తారా? లేక అరెస్ట్ చేస్తారా అనే అంశంపై సాయంత్రం వరకు ఉత్కంఠ కొనసాగింది. ఈడీ అధికారులు కవిత ఇంట్లోకి రాగానే సెర్చ్ వారెంట్ చూపించారు. ఇంట్లో సోదాలు నిర్వహించారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం ఆమెను విచారించి వాంగ్మూలం నమోదు చేశారు. సాయంత్రం 5.20 గంటల సమయంలో అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ ఆమెకు 14 పేజీల నివేదిక ఇచ్చారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ సమాచారాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి కూడా ఇచ్చారు.

**కేటీఆర్ వాగ్వాదం..**

అరెస్టు సమాచారం తెలియగానే సాయంత్రం ఆరు గంటల సమయంలో భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావులు కవిత నివాసం వద్దకు చేరుకున్నారు. గేటు వేసి ఉండటంతో చాలాసేపు వారు బయటే ఉన్నారు. అప్పటికే పార్టీ కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకున్నారు. కేటీఆర్, హరీశ్‌రావులను లోనికి అనుమతించకపోవడంతో పోలీసులతో భారాస శ్రేణులు వాగ్వాదానికి దిగాయి. తర్వాత వారిని లోనికి అనుమతించారు. ఈడీ అధికారులతో కవిత సోదరుడు కూడా అయిన కేటీఆర్ వాగ్వాదానికి దిగారు. 'అరెస్ట్ చేయబోమంటూ సుప్రీంకోర్టులో అండర్‌టేకింగ్ ఇచ్చి ఇప్పుడెలా అరెస్ట్ చేస్తారు? మాట తప్పుతున్నందున కోర్టు ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది' అని ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియా మీనాకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. ట్రాన్సిట్ వారంట్ లేకుండా దిల్లీ ఎలా తరలిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. కావాలనే శుక్రవారం వచ్చారని ఆక్షేపించారు. సోదాలు ముగిసిన తర్వాత కూడా ఇంట్లోకి ఎందుకు రానివ్వరని ఈడీ అధికారులపై ఆయన మండిపడ్డారు. అనంతరం బయటికి వచ్చిన కేటీఆర్, హరీశ్‌రావు... కార్యకర్తలకు సంయమనం పాటించాలని సూచించారు. కవితను తరలిస్తున్న సమయంలో అక్కడ భావోద్వేగాలు పెల్లుబికాయి. మెట్లు దిగి వస్తూ ఆమె తన కుమారుడిని హత్తుకున్నారు. భర్త అనిల్ ఆమెను ఓదార్చారు. కేటీఆర్, హరీశ్‌రావు, కుటుంబసభ్యులు, పార్టీ నేతలు ఆమెకు ధైర్యం చెప్పారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన కవిత అక్కడ పెద్దపెట్టున నినాదాలు చేస్తున్న అభిమానులకు చేయి ఊపుతూ కారులో వెళ్లిపోయారు.

**సొంత కార్లోనే**

కవితను దిల్లీ తరలించేందుకు ఈడీ అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేసుకున్నారు. రాత్రి 8.45 గంటలకు హైదరాబాద్ నుంచి దిల్లీ వెళ్లే విమానంలో ముందుగానే సీట్లు బుక్ చేసుకున్నారు. కవితను అరెస్టు చేసి దిల్లీ తీసుకెళుతున్నామని, ఇందుకు సహకరించాలని బంజారాహిల్స్ పోలీసులకు ఈడీ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఆమెను విమానాశ్రయానికి తరలించేందుకు బంజారాహిల్స్ పోలీసులు వాహనాన్ని తీసుకురాగా కవిత తన వాహనంలోనే వస్తానని చెప్పడంతో ఈడీ అధికారులు అంగీకరించారు.

**ఇంటి వద్ద ఉద్రిక్తత**

అరెస్టు సందర్భంగా కవిత ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వాస్తవానికి 1.30 గంటల సమయంలోనే ఈడీ అధికారులు ఆమె ఇంటికి చేరుకున్నప్పటికీ చాలాసేపటి వరకూ ఈ విషయం బయటకు పొక్కలేదు. సాయంత్రం 4 గంటల తర్వాత కార్యకర్తలు రావడం మొదలుపెట్టారు. అరెస్టయినట్లు టీవీలో ప్రసారం కాగానే భారాస నాయకులు ప్రశాంత్‌రెడ్డి, బాల్క సుమన్, బాజిరెడ్డి గోవర్ధన్, కేకే తదితరులు వచ్చారు. అప్పటి వరకూ నలుగురైదుగురు పోలీసులు మాత్రమే అక్కడ విధుల్లో ఉన్నారు. కానీ కార్యకర్తలు పెరుగుతుండటం, వచ్చిన వారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండటంతో పరిస్థితి క్రమంగా ఉద్రిక్తంగా మారింది. దాంతో బంజారాహిల్స్ ఏసీపీ వెంకటరెడ్డి అక్కడకు చేరుకున్నారు. పెద్దసంఖ్యలో పోలీసులను, రోప్ పార్టీని పిలిపించారు. నేతలు ఒక్కొక్కరు వస్తుండటంతో కార్యకర్తల నినాదాలు మిన్నంటాయి. 7 గంటల సమయంలో డీసీపీ విజయ్‌కుమార్ కూడా వచ్చారు. కవితను అరెస్టు చేసి బయటకు తీసుకొస్తున్న సమయంలో కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. వాహనాలను ముందుకు కదలనీయకుండా చేయడంతో పోలీసులు అందర్నీ పక్కకు నెట్టేశారు. స్వల్పంగా లాఠీఛార్జి చేయడంతో చాలామంది కింద పడిపోయారు. చివరకు 7.30 గంటల ప్రాంతంలో కవితను అక్కడ నుంచి తరలించారు.

శంషాబాద్ విమానాశ్రయం వద్ద కూడా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమె భర్త అనిల్, పలువురు కార్యకర్తలు కూడా విమానాశ్రయానికి వెళ్లారు.

**ఇదీ నేపథ్యం**

దిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు దిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరఫున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్లై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది.

## యడ్యూరప్పపై లైంగిక దాడి కేసు.. దర్యాప్తును సీఐడీకి అప్పగింత

**కర్ణాటక:** కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్పపై పోక్సో చట్టం కింద లైంగిక వేధింపుల కేసును డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) కర్ణాటక అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలోని సీఐడీకి అప్పగించారు. తన కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బీఎస్ యడ్యూరప్పపై ఓ మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిబ్రవరి 2వ తేదీన బెంగళూరుకు సంబంధించిన ఈ వ్యవహారంపై పోలీసు ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. 17 ఏళ్ల బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా, బెంగళూరులోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో బీఎస్ యడియూరప్పపై పోక్సో, 354 (%ూూ%) కింద కేసు నమోదైంది. అయితే కర్ణాటక డీఐజీ ఈ కేసును ఏడీజీపీ ఆధ్వర్యంలోని సీఐడీకి అప్పగించారు.ఫిర్యాదు ప్రకారం, ఆరోపించిన లైంగిక వేధింపు ఫిబ్రవరి 2న జరిగింది, ఒక మోసం కేసులో సహాయం కోరుతూ తల్లి, కుమార్తె యడ్యూరప్ప వద్దకు వెళ్లినప్పుడు. ఆపై ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిసింది. బాధితురాలు గది నుంచి బయటకు రాగానే తన తల్లికి జరిగిన వేధింపుల గురించి చెప్పింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, ఈ విషయం వెలుగులోకి రావడంతో, యడ్యూరప్ప కార్యాలయం కొన్ని పత్రాలను విడుదల చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన మహిళ ఇప్పటి వరకు వేర్వేరు వ్యక్తులపై 53 కేసులు పెట్టినట్లు తెలిసింది. అదే సమయంలో, 'నాపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని, అయితే దీని వెనుక ఏదైనా రాజకీయ ఉద్దేశ్యం ఉందని నేను ఇప్పుడే చెప్పలేను' అని యడియూరప్ప అన్నారు. ఈ విషయంపై యడ్యూరప్ప మాట్లాడుతూ.. నెల రోజుల క్రితం మా ఇంటికి ఒక తల్లీ, కూతురు వచ్చారని చెప్పారు. వారిని లోపలికి వెళ్లనివ్వలేదు. ఒకరోజు ఆమె కన్నీళ్లతో చూసి లోపలికి పిలిచి అడిగాను. తనకు చాలా అన్యాయం జరిగిందని చెప్పిందని అన్నారు. ఆ బాలిక తల్లి ఆరోగ్యం సరిగా లేదని తాను గ్రహించినట్లు, వారు నిజాలను వక్రీకరించారని యడ్యూరప్ప తెలిపారు. ఈ విషయంపై న్యాయపరంగా పోరాడుతామన్నారు.

## ఈడీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు చుక్కెదురు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురైంది. ఈడీ జారీ చేసిన సమన్లపై స్టే ఇచ్చేందుకు సెషన్స్ కోర్ట్ ఆఫ్ రూస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. హాజరు మినహాయిపు కోసం ట్రయల్ కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని కేజ్రీవాల్ లాయర్లకు సెషన్స్ కోర్టు సూచించింది. లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. దాదాపుగా ఎనిమిది సార్లు సమన్లు ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. దీంతో ఆయన హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ వేశారు. విచారించిన సెషన్స్ కోర్టు అందుకు నిరాకరించింది. ఈడీ ఇప్పటి వరకు ఎనిమిది సార్లు కేజ్రీవాల్‌కు సమన్లు ఇచ్చింది. ఏ సమన్లకు కేజ్రీవాల్ స్పందించలేదు. వర్చువల్‌గా విచారణకు హాజరవుతానని ఇటీవల ఈడీకి కేజ్రీవాల్ తెలియజేశారు. దీనికి ఎలాంటి స్పందన రాలేదు. ఇదిలా ఉంటే సార్వత్రిక ఎన్నికల ముందు ఆప్‌ను వేధించడానికే ఈడీని అడ్డంపెట్టుకుని కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని ఆప్ నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే.



# ఆర్ఎస్పీ పోటీ చేస్తే స్థానం ఇదే..!

పార్లమెంటు ఎన్నికల బీఆర్ఎస్- బీఎస్పీ పొత్తులో భాగంగా సీట్ల షేరింగ్‌పై క్లారిటీ వచ్చింది. ఇరుపార్టీలు జరిపిన చర్చల అనంతరం.. రెండు సీట్లను బీఎస్పీకి కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. నాగర్ కర్నూల్, హైదరాబాద్ పార్లమెంటు స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్- బీఎస్పీ పార్టీలు పొత్తు పెట్టకోవాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ రెండు పార్టీల అధినేతలు కేసీఆర్, ఆరె ప్రవీణ్ కుమార్ పొత్తులపై చర్చించారు. తాజాగా బీఎస్పీకి స్థానాలు కేటాయిస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పొత్తులో భాగంగా బీఆర్ఎస్ 15 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తుం డగా.. బీఎస్పీకి రెండు సీట్లు కేటాయిం చింది. హైదరాబాద్, నాగర్ కర్నూలు నియోజకవర్గాల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. మొదట నాగర్ కర్నూల్, ఆదిలాబాద్ స్థానాలు బీఎస్పీకి కేటాయిస్తారని ప్రచారం జరిగింది. అయితే ఆదిలాబాద్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆత్రం సక్కును కేసీఆర్ ప్రకటించారు. దాంతో ఆదిలాబాద్ స్థానంలో హైదరాబాద్ స్థానాన్ని కేటాయించినట్లు తెలిసింది. నాగర్ కర్నూల్ నుంచి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేయనుండగా.. హైదరాబాద్ స్థానం నుంచి ఏనుగు పార్టీ అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారనేది ఆసక్తిగా మారింది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటాలని భావిస్తోంది. మొత్తం 17 స్థానాలకు గాను మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. అందులో భాగంగా బహుజన్ సమాజ్ పార్టీ తో పొత్తుకు ఓకే చెప్పింది. వారం రోజుల క్రితమే ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కుదరగా.. సీట్ల షేరింగ్‌పై తాజాగా క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రస్తుతానికి 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. మరో 4 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. బీఆర్ఎస్ పోటీ చేస్తున్న స్థానాలివే..

ఆదిలాబాద్ – ఆత్రం సక్కు
మల్కాజ్‌గిరి – రాగిడి లక్ష్మారెడ్డి
ఖమ్మం – నామా నాగేశ్వర్‌రావు
మహబూబాబాద్ (ఎస్టీ) – మాలోత్ కవిత
కరీంనగర్ – బోయినిపల్లి వినోద్‌కుమార్
పెద్దపల్లి(ఎస్సీ) – కొప్పుల ఈశ్వర్
మహబూబ్‌నగర్ – మన్నె శ్రీనివాస్‌రెడ్డి
చేవెళ్ల – కాసాని జ్ఞానేశ్వర్
వరంగల్ (ఎస్సీ) – డాక్టర్ కడియం కావ్య
జహీరాబాద్ – గాలి అనిల్‌కుమార్
నిజామాబాద్ – బాజిరెడ్డి గోవర్ధన్

# రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్.. అందులో సభ్యులైతే రూ.10 లక్షల ఇన్సూరెన్స్

## వడ్డీలేని రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న రేవంత్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంఘాలకు మరో శుభవార్త అందించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా, స్వయం సహాయక సంఘాలకు రుణ బీమా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రెండు వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలు తీసుకునే రూ.2 లక్షల వరకు రుణాలకు ఇన్సూరెన్స్ (రిస్క్ కవరేజ్) కోసం స్త్రీనిధి సమాఖ్యకు రూ.50.41 కోట్లు విడుదల చేసింది. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేసే బాధ్యత తనదేనని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈనెల 12న మహిళలకు వడ్డీలేని రుణాలు అందించే పథకానికి ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. 6.10 లక్షల స్వయం సహాయక సంఘాలు రుణాలు ఇవ్వాలని నిర్ణయించాం అని తెలిపారు. 64 లక్షల మంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని పేర్కొన్నారు. ఈ రుణాలకు ఈ ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుంది. 10 సంవత్సరాలుగా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందలేదు అని గుర్తు చేశారు. ప్రతి నిర్ణయంలో మహిళల భాగస్వామ్యం ఉండాలని మా ప్రభుత్వం భావిస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'మీ కష్టం చూసిన, మీ నైపుణ్యం చూసిన, మీ ఉత్పత్తులను చూసిన, మీ శక్తి మీద నాకు నమ్మకం ఉంది. మీ ఉత్పత్తులను అమ్ముకోవడానికి రాబోయే నెల రోజుల్లో శిల్పారామం పక్కన వంద షాపులను కట్టించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా మీ వస్తువుల విక్రయానికి అవకాశం కల్పిస్తాం. రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో 63 లక్షల మంది సభ్యులున్నారు. రానున్న రోజుల్లో కోటి మంది మహిళలు చేరాలి. కోటి మందిని కోటీశ్వరులను చేస్తే మన రాష్ట్రం బంగారు తెలంగాణ అవుతుంది.' అని రేవంత్ అన్నారు. ఆడబిడ్డలకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే ఆరు గ్యారెంటీలను తీసుకొచ్చామని రేవంత్ గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించే మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇచ్చే గృహలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం, ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని ఇందరమ్మ ఇండ్లు, వారి కన్నీళ్లు తుడవాలని రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు ముఖ్యమంత్రి వివరించారు. ఆడబిడ్డల ఆశీర్వచనాలతోనే తమ ప్రభుత్వం ఏర్పడిందని.. వచ్చే ఐదేళ్లలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత ఇందరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 'మా సైన్యం మీరే, మా బలగం మీరే, రాబోయే రోజుల్లో 10 లక్షల మంది ఆడబిడ్డలతో కవాతు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ వెల్లడించారు.

# కవిత ఇంట్లో ఈడీ, ఐటీ సోదాలు..



లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. తెలంగాణలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో భాగంగా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో ఈడీతో పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దీంతో.. బీఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితపై పలు ఆరోపణలున్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికల ముంగిట తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపులు చోటుచేసుకుంటున్నాయి. ఎన్నికల ముందు.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాగా.. కేసీఆర్ కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో ఈడీ, ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ నుంచి వచ్చిన 10 మంది అధికారులు నాలుగు బృందాలు ఏర్పడి.. ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు. కవితతో పాటు.. ఆమె భర్త వ్యాపాలపై కూడా అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఈడీ జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ సోదాలకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో.. సంచలన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఇప్పటికే పలుమార్లు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. గతంలోనూ.. ఈడీ నోటీసులు ఇవ్వగా విచారణకు కూడా హాజరయ్యారు. అంతకు ముందు సీబీఐ అధికారులు కూడా.. కవిత నివాసానికి వచ్చి విచారణ చేశారు. కాగా.. ఆ తర్వాత కూడా విచారణకు హాజరవ్వాలని.. ఈడీ, సీబీఐ నోటీసులివ్వగా.. ఆమె నిరాకరించారు. మహిళ అని కూడా చూడకుండా.. రాత్రి సమయాల్లో కూడా విచారణ చేపట్టడాన్ని ఖండిస్తూ.. ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసు సుప్రీంలో కొనసాగుతుండటంతో.. ధర్మాసనం నుంచి స్పష్టమైన తీర్పు వచ్చే వరకు తాను విచారణకు రాలేనని చెప్పేశారు. ఇటీవల ఇచ్చిన నోటీసులకు సమాధానంగా.. లోక్ సభ ఎన్నికలు దగ్గరపడ్డాయని.. తాను బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రచారాల్లో పాల్గొనాల్సి ఉండటంతో.. బిజీగా ఉంటానని.. ఎన్నికలు పూర్తయ్యే వరకు విచారణకు రావటం వీలుపడదని.. కావాలంటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. అయితే.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత కీలక పాత్ర పోషించారని.. ఈ పాలసీలో ఆమెకు సుమారు 100 కోట్ల వరకు ముడుపులు ముట్టినట్టుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ కేసుతో సంబంధమున్న పలువురిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారించగా.. కవితకు సంబంధించి విషయాలను బయటపెట్టినట్టు సమాచారం. ఇప్పటికే.. కవిత పీఏతో పాటు పలువురు కీలక వ్యక్తులు అప్రూవర్లుగా మారిపోయి.. సంచలన విషయాలను వెల్లడించినట్టు తెలుస్తోంది. వాళ్లు ఇచ్చిన ఆధారంగానే.. ఛార్జ్ షీట్లు నమోదు చేయగా.. అందులో కవిత పేరును అధికారులు చేర్చారు. వారి వాంగ్మూలాలను ఆధారంగా చేసుకునే... కవితను విచారణకు పిలుస్తున్నట్టు అధికారులు చెప్తున్నారు. కాగా.. ఆమె విచారణకు రాకపోవటంతో.. ఇప్పుడు ఏకంగా ఇంట్లో సోదాలు చేసేందుకు ఈడీ, ఐటీ అధికారులే స్వయంగా వచ్చేశారు. దీంతో.. ఏం జరుగుతుందో అని బీఆర్ఎస్ శ్రేణులు టెన్షన్ పడుతున్నారు. అయితే.. ఇప్పటికే అధికారం కోల్పోయి.. ఈ ఎన్నికల్లో అయినా మెజార్టీ సీట్లు సాధించాలని బీఆర్ఎస్ అధిష్ఠానం కసరత్తు చేస్తుండగా.. గులాబీ నేతలు ఒక్కొక్కరిగా కారు దిగుతూ గులాబీ అధినేత కేసీఆర్‌కు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. ఇదిలా ఉంటే.. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టూ.. ఇప్పటికే పార్టీని ఎలా గట్టెక్కించాలన్న టెన్షన్‌లో ఉన్న కేసీఆర్‌కు.. కవిత ఇంటిపై ఈడీ, ఐటీ సోదాలతో మరో తలనొప్పి వచ్చి పడ్డట్టయింది.

# కారు దిగి రెండోసారి సొంతగూటికి..!?



లోక్ సభ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్ పార్టీకి గులాబీ నేతలు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. ఒకరి వెంట ఇంకొకరు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయేందుకు క్యూ కడుతున్నారు. సిట్టింగ్ ఎంపీతో మొదలైన ఈ జంపింగుల పర్వం మాజీలతో ఊపందుకుని ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేల దాకా వచ్చింది. ఈ నేపథ్యంలోనే.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సీఎం రేవంత్ రెడ్డిని కలవటం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. దానం మళ్లీ సొంతగూటికి చేరుకోనున్నాడా అన్న చర్చ మొదలైంది. లోక్ సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సమీకరణాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. ఏ నేత ఎన్నకల ఉంటాడన్నది ఎవరూ ఊహించలేకపోతున్నారు. అందులోనూ.. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నేతలు చాలా మంది నేతలు, మాజీలు ఇప్పటికే.. కారు దిగేశారు. అందులో సిట్టింగ్ ఎంపీలు కూడా ఉండటం గమనార్హం. ఇక ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేల వంతొచ్చినట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే, సీనియర్ నేత దానం నాగేందర్ కూడా కారు దిగి.. మళ్లీ సొంత గూటికి చేరేందుకు సిద్ధమవుతున్నట్టుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో దానం నాగేందర్ భేటీ అవటమే అందుకు కారణం. శుక్రవారం రోజున.. హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లి దానం నాగేందర్.. మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా.. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీప్ దాస్ మున్షీ ఉండటం.. మరింత ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలకు దానం నాగేందర్ కలవటం.. ఇప్పుటు స్వయంగా ఆయనే వెళ్లి సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవటం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. ఇక పార్టీ మార్పు ఖాయమన్న వార్తలు ఊపందుకున్నాయి. అయితే.. దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీ నుంచే మొదలైన విషయం తెలిసిందే. 1994, 1999, 2004 ఎన్నిలకల్లో.. ఆసిఫ్ నగర్ నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే.. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకునిగా ఉన్న దానం.. 2004లో తెలుగుదేశం పార్టీలో చేరి.. ఆ పార్టీ తరపున బరిలో దిగి గెలిచారు. మళ్లీ ఆ తర్వాత ఆ సీటుకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో ఓడిపోయాపు. ఆ తరువాత నియోజకవర్గాల విభజన కాగా.. 2009 ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీచేసి గెలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో ఆరోగ్యశాఖ మంత్రిగా.. ఆ తర్వాత రోశయ్య మంత్రివర్గంలోనూ అదే శాఖ మంత్రిగా కొనసాగారు. ఇక.. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లోనూ ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి.. ఓడిపోయారు. ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరిపోయి.. 2018లో మళ్లీ ఖైరతాబాద్ బరిలో దిగి గెలిచారు. అయితే.. ఇప్పటికే ఓసారి టీడీపీకి వెళ్లి సొంతగూటికి చేరుకున్న దానం.. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి మరొక్కసారి సొంతగూటికి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు వార్తలు ప్రచారమవుతున్నాయి. మరి.. దానం ఎలాంటి నిర్ణయం తీసుకోకున్నారో చూడాలి. నిజంగానే సొంతగూటికి వెళ్తున్నారో.. లేదా అందరిలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిశానని చెప్తారో చూడాలి.

# హోలీ పండుగకు స్పెషల్ ట్రైన్స్..



హోలీ పండగకు సొంతూళ్లకు వెళ్లేవారికి సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్‌తో పాటు వివిధ రైల్వే స్టేషన్ల నుంచి ప్రత్యేక ట్రైన్లను నడపనుంది. మొత్తం 18 స్పెషల్ ట్రైన్లను నడుస్తాయని రైల్వే అధికారులు వెల్లడించారు. హోలీ పండుగ దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటారన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా దక్షిణ భారతదేశంతో పోలిస్తే.. ఉత్తర భారతదేశంలో ఈ పండగను ఘనంగా నిర్వహిస్తారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందగా పండగను ఎంజాయ్ చేస్తారు. ఈ పండుగ కోసం వివిధ ప్రాంతాల్లో ఉపాధి నిమిత్తం స్థిరపడిన వాళ్లు స్వస్థలాలకు వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు గుడ్‌న్యూస్ చెప్పారు. హోలీ పండగ కోసం సొంతూళ్లకు వెళ్లాలనుకుంటున్న వారి కోసం ప్రత్యేక ట్రైన్లను ఏర్పాటు చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పలు రాష్ట్రాలకు స్పెషల్ ట్రైన్లు నడపనుంది. మొత్తం 18 ప్రత్యేక ట్రైన్లు సేవలు అందించనున్నాయి. మార్చి 16వ తేదీ నుంచి ఈ స్పెషల్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తాయని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు.

ప్రత్యేక రైళ్ల వివరాలు,,,,,,,,
సికింద్రాబాద్ – గోమతి నగర్, గోమతి నగర్ – సికింద్రాబాద్, హైదరాబాద్ – పాట్నా, పాట్నా – హైదరాబాద్, పాట్నా – రక్సాల్, రక్సాల్ – కాచిగూడ, కాచిగూడ – రక్సాల్, సంత్రగాచి – సికింద్రాబాద్, సికింద్రాబాద్ – షాలిమార్ షాలిమార్ – సికింద్రాబాద్, కాచిగూడ – లాల్ ఘర్, లాల్ ఘర్ – కాచిగూడ, సికింద్రాబాద్ – దర్భాంగా, దర్భాంగా – సికింద్రాబాద్


# టీజీ కోడ్‌తో వెహికల్ రిజిస్ట్రేషన్..





ఖైరతాబా ద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ సాయంత్రం ప్రారంభిస్తారని అధికారులు వెల్లడించారు. జిల్లాల కోడ్‌ల తర్వాత రవాణా వాహనాలు, ఆర్టీసీ బస్సుల సిరీస్ నిర్దేశిత అక్షరాలతో ప్రారంభమ వుతుంది. ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్‌కు టీ, యూ, వీ, డబ్ల్యూ, ఎక్స్, వై సిరీస్ ఉంటాయి. ఆర్టీసీ బస్సులు ఎప్పటిలాగే సిరీస్‌తో మొదలవుతాయి. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడింది. ఆరోజు నుంచే ఏపీ పునర్విభజన చట్టం అమ ల్లోకి వచ్చింది. మొదట తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్ టీజీగానే ఉంటుందని ప్రచారం జరిగింది. మొదట్లో ఇందుకు అనుగు ణంగా వాహనాల రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు కూడా చేశారు. అయితే అనూహ్యంగా టీజీ బదులుగా టీఎస్‌గా మార్పు చేశారు. అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ పేరుకు దగ్గరగా ఉంటుందనే ఉద్దేశంతోనే టీఎస్‌గా ఎంపిక చేశారనే ప్రచారం జరిగింది. అప్పటి ముఖ్యమం త్రి కేసీఆర్ ఆదేశాలతో వాహనాల రిజిస్ట్రేషన్ పేరును టీఎస్‌గా ఖరారు చేస్తూ కేంద్రానికి ప్రతిపాదించారు. ఆ వెంటనే దానిని కేంద్రం నోటిఫై చేసింది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత వాహన రిజిస్ట్రేషన్ మార్క్‌లో మార్పు చేయాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా రాష్ట్ర మంత్రి వర్గంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కేబినెట్ ప్రతిపాదన ఆదారంగా కేంద్ర ప్రభుత్వం మార్పు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణలో ఇకపై రిజిస్టర్ అయ్యే వాహనాల మార్క్ టీజీగా మారనుంది. అయితే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసే వాహనాలకు మాత్రమే టీజీ రానుంది. పాత వాటికి యథావిధిగా టీఎస్ కొనసాగుతుందని వారు మార్చుకోవాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

తెలంగాణ వ్యాప్తంగా నేటి (మార్చి 15) నుంచి కొత్తగా టీజీ కోడ్‌తో వాహనాలు రిజిస్ట్రేషన్ కానున్నాయి. టీఎస్‌కు బదులు టీజీ ఉపయోగించాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆర్టీఏ కార్యాలయాల్లో అందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కొత్త వాహనాలను ఇక నుంచి టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయనున్నారు. తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారికి అలర్ట్. నేటి (మార్చి15) నుంచి వాహనాల రిజిస్ట్రేషన్ 'టీజీ' కోడ్‌తో జరగనుంది. కొత్త వాహనాల నంబర్ ప్లేట్లపై స్థానంలో కోడ్ రానుంది. జిల్లాల నంబరు కోడ్‌లు పాతవే కొనసాగుతాయి. ఈ మేరకు రేవంత్ ప్రభుత్వం గురువారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్‌ను టీఎస్ నుంచి టీజీకి మార్పు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసి పంపగా, కేంద్ర ప్రభుత్వం ఈ నెల 12న గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. మోటారు వాహనాల చట్టం 1988 లోని సెక్షన్ 41(6) కింద ఉన్న అధికారాలతో గెజిట్ నోటిఫికేషన్‌లో మార్పు చేసినట్లు కేంద్ర రవాణా శాఖ తెలిపింది. ఆ నోటిఫికేషన్‌లోని టేబుల్‌లో సీరియల్ నంబర్ 29ఏ కింద.. తెలంగాణ రాష్ట్రానికి ఇదివరకు ఉన్న టీఎస్ స్థానంలో ఇప్పుడు టీజీ మార్క్ కేటాయించినట్లు వెల్లడించింది. జిల్లాల వారీగా రిజిస్ట్రేషన్ మార్క్ (కోడ్)తో తెలంగాణ ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ ఇచ్చింది. నూతన సీరీస్‌ను హైదరాబాద్

# ఆరోగ్యశ్రీకి కొత్త కార్డులు..! రూ.10 లక్షల వరకు...



పేదలకు రేవంత్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరుకు సిద్ధమైంది. రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే ఈ స్కీమ్‌ను ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ తరహాలో తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం చేయూత పథకం కింద ఆరోగ్ శ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే. తాజాగా.. ఈ పథకం అమలకు కార్యచరణ సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా.. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేసేందుకు రెడీ అయింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు కొత్త కార్డులు ఇవ్వనుంది. ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు ఇచ్చే కార్డుల తరహాలో ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని యూనిక్ ఐడీతో కార్డులు మంజూరు చేయనున్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ సబ్ నంబర్ ఇవ్వటంతో పాటు ఇదే కార్డును హెల్త్ ప్రొఫైల్‌కు లింక్ చేసి, స్టేట్ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను మెయింటెయిన్ చేయనున్నారు. ఇన్నాళ్లు తెల్ల రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకొని ఈ స్కీమ్‌ను అమలు చేశారు. ఇకపై ఆరోగ్యశ్రీకి రేషన్‌కార్డుకు లింకు పెట్టకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయానికి ఇటీవల కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో స్కీమ్‌లో లబ్ధిదారులను గుర్తించడం ఎలా ? అన్నదానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రేషన్‌కార్డు, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలోని 1.30 కోట్ల కుటుంబాలకు ఈ స్కీమ్‌ను వర్తింపజేసేందుకు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం ఏటా ఆరోగ్యశ్రీకి రూ.1,100 కోట్లు ఖర్చవుతున్నాయి. స్కీమ్‌ను అందరికీ వర్తింపజేస్తే ఇంకో రూ.400 కోట్లు అదనంగా ఖర్చవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 77 లక్షల 19 వేల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,310 ఆసుపత్రిల్లో ఆరోగ్య శ్రీ సేవలు అందుతున్నా యి. 293 ప్రైవేట్ ఆస్పత్రులు, 198 ప్రభుత్వ ఆసుపత్రులు, 809 పీహెచ్‌సీలలో అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్య శ్రీ కింద 1,376 ఆపరేషన్లు, 289 వైద్య సేవలు అందుబాటులో ఉండగా.. వాటి సంఖ్యను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. మరో 72 కొత్త ట్రీట్‌మెంట్ ప్రొసీజర్స్‌ను యాడ్ చేయాలని అధికారులు భావిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.




# వాహనదారులకు అలర్ట్.. నేడు ట్రాఫిక్ ఆంక్షలు



ప్రధాని నరేంద్రమోదీ నేడు, రేపు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రోడ్ షోలు, ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో నగరంలో నేడు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. ఈసారి ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 14కు స్థానాల్లో లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే రాష్ట్రంలో పలు దఫాలు ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు పర్యటించారు. తాజాగా మరో రెండు రోజులపాటు రాష్ట్రంలో మోడీ పర్యటించనున్నారు. నేటి నుంచి రెండ్రోజుల పాటు ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఇవాళ హైదరాబాద్ రానున్న మోదీ మల్కాజ్?గిరిలో నిర్వహించే విజయ సంకల్ప సభ రోడ్ షోలో పాల్గొననున్నారు. దీంతో బేగంపేట నుండి మల్కాజ్?గిరి రూట్ మొత్తం భారీ బద్రత ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సాయంత్రం 4.40 గంటల నుంచి 7 గంటల మధ్య బేగంపేట, పీఎస్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో, ప్లాజా, సెయింట్ జాన్స్ రోడ్డు, సంగీత్ ఎక్స్‌రోడ్, ఆలుగడ్డ బావి, మెట్టుగూడ, రైల్వే ఆసుపత్రి, మల్కాజ్‌గిరి ఆర్చి లాలాపేట్, తార్నాక, గ్రీన్ ల్యాండ్స్, మోనప్ప జంక్షన్, రాజ్‌భవన్, ఎంఎంటీఎస్ జంక్షన్, వీవీ విగ్రహం మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు విధించారు. ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని రాచకొండ సీపీ తరుణ్ జోషి వెల్లడించారు. రోడ్ షో వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయమార్గాలు చూసుకోవాలన్నారు. ఇక నేడు ఎల్బీస్టేడియంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరగనుంది. ఇఫ్తార్ విందు సందర్భంగా సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్నారు.

# అసలైన టైమ్ కోసం రెడీ!



బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె, రణవీర్ సింగ్ ఇటీవల తమ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పిన విషయం తెలిసిందే బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె, రణవీర్ సింగ్ ఇటీవల తమ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ చెప్పిన విషయం తెలిసిందే. మరికొద్ది రోజుల్లో తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు. సెప్టెంబర్ లో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు దీపిక ఇన్ స్టాలో పోస్ట్ కూడా పెట్టింది. పెళ్లైన ఆరేళ్ల తర్వాత దీపిక తల్లి కాబోతుండడంతో ఫ్యాన్స్, సన్నిహితులు, సినీ ప్రముఖులు ఇప్పటికీ శుభాకాంక్షలు చెబుతున్నారు. దీపికా పదుకొణె ఇప్పటికే సైన్ చేసిన సినిమాల షూటింగ్స్ పరిస్థితేంటని చాలా మంది నెటిజన్లతోపాటు మూవీ లవర్స్ సందేహాలు వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. దీంతో పాటు బాలీవుడ్ డైరెక్టర్ రోహిత్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సింగం ఎగైన్ మూవీలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. అయితే ఆయా సినిమాల షూటింగ్స్ కు దీపిక బ్రేక్ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. తాజాగా ఈ బ్యూటీ ముంబయి ఎయిర్ పోర్ట్ లో తళుక్కుమంది. స్టైలిష్ అవతార్ ఉన్న దీపిక.. షూటింగ్ కు బయలుదేరింది. దీంతో షూటింగ్ లకు బ్రేక్ ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలకు చెక్ పెట్టింది. డెలివరీ సమయంలో సరైన విరామం తీసుకుని తన బిడ్డతో ఉండేందుకు వీలుగా దీపిక ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రభాస్ కల్కి మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టనుంది దీపికా పదుకొణె. దీంతో ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత.. ఆ సినిమా రిలీజ్ పై ఆందోళన వ్యక్తం చేశారు ఫ్యాన్స్. కానీ ఇప్పటికే దీపిక తన షూటింగ్ పార్ట్ అంతా కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. ఏదేమైనా ఫ్యాన్స్ మాత్రం దీపిక ప్రెగ్నెన్సీ కారణంగా ప్రభాస్ సినిమా రిలీజ్ ఆలస్యం కాకూడదని కోరుకుంటున్నారు. ఇక ఆరేళ్ల పాటు డేటింగ్ లో ఉన్న రణవీర్ సింగ్, దీపిక 2018 నవంబర్ 14న ఇటలీలోని లేక్ కోమోలో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన రొమాంటిక్ చిత్రం గోలియోం కీ రాస్లీలా రామ్ లీలా సెట్స్‌లో వీరిద్దరూ తొలిసారి కలుసుకున్నారు. ఆ తర్వాత బాజీరావ్ మస్తానీ, పద్మావత్ చిత్రాల్లో దీపిక, రణవీర్ కలిసి నటించారు. ఇలా ప్రేమలో పడ్డ వీరిద్దరూ.. త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారు.



సౌత్ ఇండస్ట్రీలో ఇప్పుడు రాజమౌళి తర్వాత ఆ స్థాయిలో గుర్తింపు అందుకుంటున్న దర్శకులలో అట్లీ కూడా టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు %దీఎ: ౧బజూఖుఎఱ ణవంఎ ఎ 11 మీుతీ 2024 6:12ూవీ% సౌత్ ఇండస్ట్రీలో ఇప్పుడు రాజమౌళి తర్వాత ఆ స్థాయిలో గుర్తింపు అందుకుంటున్న దర్శకులలో అట్లీ కూడా టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు. బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్ తో అతను చేసిన జవాన్ సినిమా ఏ స్థాయిలో సక్సెస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద మొదటిసారి 1000 కోట్ల రుచి చూసిన ఈ దర్శకుడు తదుపరి సినిమాను అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురావాలి అని అనుకుంటూ ఉన్నాడు. ఇక ప్రస్తుతం అతని లిస్టులో అగ్ర హీరోలే ఉన్నారు. బాలీవుడ్ లో అయితే చాలామంది అట్లితో సినిమా చేయాలి అని ఆలోచనతో ఉన్నారు. అతను అడిగితే డేట్స్ ఇవ్వడానికి ఏమాత్రం వెనుకడుగు వేయరు అని చెప్పవచ్చు. ఇక అల్లు అర్జున్ తో ఇదివరకే ఒక ప్రాజెక్టు ఉంటుంది అని క్లారిటీ అయితే వచ్చేసింది. అయితే స్క్రిప్ట్ ఓకే అయ్యిందా లేదా అనే విషయంలో మాత్రం ఎలాంటి టాక్ అయితే బయటకు రాలేదు. అల్లు

## ఇద్దరికి 200 కోట్లకు పైనే..?


అర్జున్ అయితే పుష్ప 2 తరువాత అట్లీతో సినిమా చేయాలి అని ఆలోచనతో ఉన్నాడు. ఎందుకంటే ఆ తర్వాత సినిమా తప్పకుండా అంతకుమించి అనేలా ఉండాలి.. అందుకే లిస్టులో త్రివిక్రమ్ ఉన్నప్పటికీ కూడా బన్నీ అట్లీని లైన్ లోకి తీసుకు వస్తున్నాడు. ఇక తర్వాత ఎలాగూ సందీప్ రెడ్డి వంగా కూడా ఉన్నాడు. కాబట్టి పర్ఫెక్ట్ లైన్ అని అనుకుంటున్నాడు. అయితే అల్లు అర్జున్ తో చేయబోయే అట్లీ సినిమాలను సన్ పిక్చర్స్ నిర్మించే అవకాశం ఉంది. అయితే ఇద్దరి పారితోషకాలు ఊహించని రేంజ్ లోనే ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా అట్లీ అయితే దాదాపు 60 కోట్లకు పైగా రెమ్యునరేషన్ తో పాటు సినిమా విడుదలైన తర్వాత బిజినెస్ లో వాటా కూడా అడిగే విధంగా డీల్ సెట్ చేసుకోవాలని అనుకుంటున్నాడట. ఇక అల్లు అర్జున్ పుష్ప 2 తర్వాత తన పారితోషికాన్ని ఏకంగా 100 కోట్లు దాటించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఆ సినిమా తప్పకుండా 700 కోట్లు రేంజ్ లో బిజినెస్ చేస్తుంది అని ఇండస్ట్రీలో టాక్ అయితే ఉంది. ఇక ఏమాత్రం వెయ్యి కోట్లు దాటిన బన్నీ రెమ్యునరేషన్ 120 కోట్లకు చేరువయ్యే అవకాశం ఉంటుంది. దీంతో అట్లీ బన్నీ కలిస్తే ఈ ఇద్దరి పారితోషకాలే కోసమే సన్ పిక్చర్స్ దాదాపు 200 కోట్ల వరకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుంది. సినిమా బడ్జెట్ ఎంత లేదన్నా 250 కోట్లు ఉంటుంది. ఈ లెక్కన చూస్తే అట్లే అల్లు అర్జున్ కాంబినేషన్ కోసం దాదాపు 450 కోట్లకు పైగానే ఖర్చు చేయాల్సిన పరిస్థితి రావచ్చు. మరి ఇంత రిస్క్ సన్ పిక్చర్స్ తీసుకుంటుందా లేదా అనేది కాలమే సమాధానం చెప్పాలి.

# ఎన్టీఆర్ ఇచ్చిన స్ట్రోక్ గుర్తుందా..




అయితే ఇదే తరుణంలో ఓ వర్గం ఫ్యాన్స్ నెగిటివ్ కామెంట్స్ కూడా చాలా వైరల్‌గా మారుతుంటాయి సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోలు ఎవరి పనుల్లో వారు చాలా బిజీగా ఉంటారు. స్టార్స్ ఒకరికొకరు ఎదురుపడితే మాత్రం చాలా హ్యాపీగా కౌగిలించుకొని ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకుంటూ ఉంటారు. ఇక అగ్ర హీరోలు ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఫ్యాన్స్ ఆనందాలు అంతా ఇంతా ఉండవు. అయితే ఇదే తరుణంలో ఓ వర్గం ఫ్యాన్స్ నెగిటివ్ కామెంట్స్ కూడా చాలా వైరల్‌గా మారుతుంటాయి. బాక్సాఫీస్ రికార్డులపై పోస్టర్స్ పై ఎంత పాజిటివ్ గా ఉన్నా కూడా సోషల్ మీడియాలో ఊహించని స్థాయిలో నెగెటివిటీ అనేది పెరిగిపోతుంది. కొంతమంది స్టార్ హీరోలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఉన్న నెగెటివిటీని చూసి భయపడి అందులోకి రావాలని అనుకోవడం లేదు అంటే పరిస్థితి ఏ రేంజ్ లో ఉందొ చెప్పవచ్చు. ఇక ఫ్యాన్స్ మధ్యలో గొడవలు కామెంట్స్ వరకు కాకుండా భౌతిక దాడులకు కూడా దారితీస్తున్నాయి. రీసెంట్గా అల్లు అర్జున్ ప్రభాస్ ఫ్యాన్స్ మధ్యలో కొట్లాట ఎంత వైరల్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఈ తరహా గొడవలు ఇప్పటివి కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నవే. కొందరు అయితే ఏకంగా చంపేవరకు వెళ్లిన విధానం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. గతంలో పవన్ కళ్యాణ్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మధ్య కూడా గొడవలు ఎక్కువగానే జరిగాయి. ఇక ఆ గొడవల విషయంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఇచ్చిన స్ట్రోక్ మాత్రం అప్పట్లో హాట్ టాపిక్ గా నిలిచింది. ఇక లేటెస్ట్ గా ఫ్యాన్స్ వార్స్ కొనసాగుతున్న తరుణంలో ఆ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఎన్టీఆర్ ఏమన్నారంటే.. కేవలం నా అభిమానులకు మాత్రమే కాదు. అందరికి ఇచ్చే ఒకే ఒక్క సందేశం. మా నటీనటులలో ఎవరు ఈ స్థాయిలో గొడవపడి తిట్టుకున్న సందర్భాలు లేవు. అభిమానాలు సినిమాల వరకు ఓకే. రెండు గంటలు చూసే సినిమా కొరకు మీకు గొడవల్లోకి వెళ్ళకూడదు. నా అభిమానులు అయితే గొడవల్లోకి వెళ్లరు అని అనుకుంటున్నాను. కానీ వెళ్లే ఆలోచన ఉన్నవారు అయితే నా అభిమానులుగా ఉండవద్దు అని నేను కోరుకుంటున్నాను. ఎప్పుడైనా సరే దేశం తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు మిత్రులు భార్యాభర్తలు.. ఆ తర్వాతే మీ అభిమాన నటీనటులు అని ఎన్టీఆర్ ఇచ్చిన సందేశం అందరినీ ఎంతగానో ఆలోచింపజేసింది. ఒక విధంగా సినీ తారలందరూ కూడా ఇలానే చెబితే బాగుంటుంది అని అభిప్రాయాలు కూడా వచ్చాయి. ఇక గతంలో మహేష్ బాబు కూడా భరత్ అనే నేను సినిమా ఈవెంట్ జు ఎన్టీఆర్ ను గెస్ట్ గా పిలిచిన విషయం తెలిసిందే. మేము మేము బాగానే ఉంటాం. మారాల్సింది మీరే అంటూ గొడవలు పడకూడదు అని మంచి సందేశం ఇచ్చాడు. స్టార్ హీరోలు అయితే ఎలాంటి అభ్యంతరాలు లేకుండా చాలా ఫ్రెండ్లీగా కొనసాగుతున్నారు. మరి ఫ్యాన్స్ వారిని ఎప్పుడు అర్థం చేసుకుంటారో.

# వచ్చేవన్ని క్రేజీ కాంబినేషన్లే..



విజయ్ దేవరకొండ లైగర్ సినిమా సక్సెస్ అయ్యి ఉంటే ఇప్పుడు విజయ్ లైనప్ మరోలా ఉండదేమో విజయ్ దేవరకొండ లైగర్ సినిమా సక్సెస్ అయ్యి ఉంటే ఇప్పుడు విజయ్ లైనప్ మరోలా ఉండదేమో. ముఖ్యంగా కరణ్ జోహార్ తోనే ఒక సినిమా ఎనౌన్స్ చేసేవారు. ఇక పూరి జగన్నాథ్ దర్శకత్వంలోనే జనగణమన సినిమా కూడా సెట్స్ పైకి వచ్చేది. కానీ లైగర్ దెబ్బకు ఆ ప్లాన్స్ క్యాన్సిల్ అయిన విషయం తెలిసిందే. ఇక విజయ్ మళ్ళీ ఎప్పటిలానే తన రెగ్యులర్ ఫార్మాట్ లో సక్సెస్ కొట్టాలని ఫిక్స్ అయ్యాడు. ఇప్పటికే శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాతో ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశాడు ఆ సినిమా పరవాలేదు అనిపించింది. ఇక ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ తో పూర్తిస్థాయిలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యాడు. గీతగోవిందం ఫేమ్ పరశురామ్ కాంబినేషన్లో తప్పకుండా మరొక హిట్టు అందుతుంది అనే నమ్మకంతో ఉన్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 5వ తేదీన విడుదల కాబోతున్న విషయం తెలిసిందే.వచ్చే ఏడాది కూడా రెండు అలాగే ఈ ఏడాది విజయ్ దేవరకొండ మరొక క్రేజీ ప్రాజెక్టులో కనిపించబోతున్నాడు. ఆ సినిమా మరేదో కాదు.నాగ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతి మూవీస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఈ పాన్ వరల్డ్ సినిమాలో విజయ్ కూడా ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. డైరెక్టర్ నాగ్ అశ్విన్ మొదటి సినిమా ఎవడే సుబ్రహ్మణ్యం లో విజయ్ ఒక ఫ్రెండ్ పాత్రలో నటించాడు. ఇక మహానటి సినిమాలో కూడా అతను సమంత కు జోడిగా నటించాడు. దీంతో ఆ బాండింగ్ తోనే అతను ఇప్పుడు నాగ్ అశ్విన్ కోరిక మేరకు కల్కి లో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్టుపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. అలాగే లిస్టులో గౌతమ్ తిన్ననూరి సినిమా కూడా ఉంది. ఈ సినిమాలో అతను ఒక పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. స్పై యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ కు ఆ మధ్య బ్రేకులు పడ్డాయి. లేదంట త్వరగానే ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేవారు. సీతార ఎంటర్టైన్మెంట్ నిర్మిస్తోన్న ఈ సినిమా షూటింగ్ అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది చివర్లోనే రావచ్చు. ఇక విజయ్ లిస్టులో మరో ఇద్దరి దర్శకులు కూడా ఉన్నారు. త్వరలోనే న్యూ కాంబినేషన్స్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇక అప్పుడెప్పుడో సుకుమార్ తో కూడా ఒక సినిమా చేయబోతున్నట్లు విజయ్ అఫీషియల్ గానే క్లారిటీ ఇచ్చాడు. మరి ఆ ప్రాజెక్టు ఎప్పుడు సెట్స్ పైకి వస్తుందో చూడాలి.





# అయోధ్యలో అపోలో సేవలు..

రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల తన తాత కుటుంబ సభ్యులతో కలిసి రామ్ రాగ్ సేవ చివరి రోజు వేడుకల కోసం అయోధ్య రామమందిరాన్ని సందర్శించారు రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల తన తాత కుటుంబ సభ్యులతో కలిసి రామ్ రాగ్ సేవ చివరి రోజు వేడుకల కోసం అయోధ్య రామమందిరాన్ని సందర్శించారు. అంతేకాదు ఈ విజిట్‌కి చాలా ప్రత్యేకత ఉంది. అక్కడ భక్తులకు సేవలందించేందుకు ఉపాసన స్వయంగా అపోలో ఆస్పత్రిని ప్రారంభించారు. అత్తమామలు, తాతయ్యతో కలిసి అయోధ్యకు వెళ్లిన ఉపాసన వారితో కలిసి ఉన్న ఫోటోలను సోషల్ మీడియాల్లో షేర్ చేసారు. అలాగే అయోధ్యలో యుపి సీఎం యోగి ఆధిత్యానాథ్‌తో కలిసి దిగిన ఫోటోను కూడా షేర్ చేసారు.బ్లాస్ట్ అయ్యేలా.. రామ మందిర్‌లో 48 రోజులుగా సాగుతున్న రామరాగ్ సేవ మార్చి 10తో ముగిసింది. ఒక ఎంటర్ ప్రెన్యూర్ గా ఉపాసన తన బిజీ జీవితం మధ్య చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించడానికి కొంత సమయం తీసుకున్నారు. ఇంతకుముందే తన ఉపాసన తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తన కామినేని కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న ఫోటోను షేర్ చేసింది. 'అయోధ్య చలో' అనే క్యాప్షన్‌ను జోడించింది. అలాగే రామమందిరం ముందు ఆమె తన తాతను కౌగిలించుకున్న ఒక విలువైన క్షణానికి సంబంధించిన ఫోటోను కూడా షేర్ చేసింది. నా హృదయం నిండిపోయింది. ధన్యవాదాలు తాతా! అంటూ మురిసిపోయింది.వచ్చే ఏడాది కూడా రెండు జనవరి 22న అయోధ్యలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి రామ్ చరణ్.. తన తండ్రి మెగాస్టార్ చిరంజీవి, తల్లి సురేఖ కొణిదెలతో కలిసి హాజరయ్యారు. ఆ సమయంలో ఉపాసన వారితో లేరు .. 48 సుదీర్ఘ భక్తి ఆచారాలు మరికొన్ని గంటల్లో ముగియబోతున్నందున ఇప్పుడు ఉపాసన ఆలయాన్ని సందర్శించారు. రాముని దర్శనం.. అపోలో విస్తరణ: అయోధ్య రాముడిని దర్శించుకోవడమే కాకుండా అక్కడ అపోలో హాస్పిటల్ కొత్త బ్రాంచిని ప్రారంభించిన ఉపాసన .. తాత ప్రతాప్ రెడ్డి లెగసీని ముందుకు సాగిస్తున్న వైనం ఆకర్షిస్తోంది.



జబర్దస్త్ యాంకర్ గా కెరీర్ స్టార్ చేసిన అనసూయ భరద్వాజ్ ఆ తర్వాత టెలివిజన్ ప్రపంచంలో స్టార్ సెలబ్రిటీగా మారిపోయింది జబర్దస్త్ యాంకర్ గా కెరీర్ స్టార్ చేసిన అనసూయ భరద్వాజ్ ఆ తర్వాత టెలివిజన్ ప్రపంచంలో స్టార్ సెలబ్రిటీగా మారిపోయింది. యాంకర్ అనే పదానికి సరికొత్త అర్థం తీసుకొచ్చిన ఆమె గ్లామర్ తోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఇక తర్వాత వెండితెరపై మొదలైన ప్రయాణం మరింత దూకుడుగా కొనసాగింది. రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్లో వెళ్లకుండా మంచి కంటెంట్ ఉన్న క్యారెక్టర్ లను సెలెక్ట్ చేసుకుంటూ తన క్రేజ్ పెంచుకుంది. అలాగే లేడీ ఓరియంటెడ్ సినిమాలు కూడా చేసింది. అనంతరం మెల్లగా టెలివిజన్ ప్రపంచానికి బ్రేక్ ఇచ్చిన అనసూయ సోషల్ మీడియాలో మాత్రం ఎప్పటికప్పుడు తన గ్లామర్ తో మరింత ఎట్రాక్ట్ చేస్తూనే ఉంది. ఆమె ఎంత స్టైలిష్ డ్రెస్ వేసినా, అలాగే ఎంత ట్రెడిషనల్ లుక్ లో కనిపించినా కూడా గ్లామర్

## ట్రెడిషన్ డ్రెస్సులో కూడా.. అదే గ్లామర్ డోస్

మాత్రం అస్సలు తగ్గదు. ఆ విషయంలో మిగతా వారికి గట్టి పోటీని ఇస్తుంది అని చెప్పవచ్చు. ఇక రీసెంట్ గా అనసూయ పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు చూస్తే షాక్ అవ్వాల్సిందే. భర్తతో కలిసి దిగిన కొన్ని ఫోటోలు కూడా ఆమె పోస్ట్ చేసింది. లంగా వోని లో కనిపించిన అనసూయ భరద్వాజ్ వయ్యారంగా ఫోటోలకు స్టిల్స్ ఇస్తూ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా మరొక లుక్కులో గాగుల్స్ పెట్టుకుని తన స్మైల్ తోనే కుర్రాళ్ల మతి పోగొట్టేసిందే. అనసూయ ఈ లంగా వోని పిక్ లో మాత్రం చాలా అందంగా ఉంది అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. హాఫ్ శారీలో అనసూయ వయసు ఇంకా తగ్గింది అని మరి కొందరు అంటున్నారు. ఇక ఆమె పిల్లలకు సంబంధించిన మరి కొన్ని ఫోటోలు కూడా అనసూయ షేర్ చేసుకుంది. ఇక ఆమె సినిమా కెరీర్ విషయానికి.. వస్తే రంగస్థలం తర్వాత ఇండస్ట్రీలో మరింత బిజీగా మారిపోయిన విషయం తెలిసిందే. పాజిటివ్ నెగిటివ్ అని సంబంధం లేకుండా మంచి పవర్ఫుల్ క్యారెక్టర్స్ వస్తే ఏమాత్రం విడిచి పెట్టడం లేదు. పుష్ప సినిమాతో కూడా నటిగా మంచి గుర్తింపు అందుకుంది.

# అన్ను.. చీరలో సెగలు పుట్టించేలా..



అన్ను అంబానీ.. మన్మథుడు సినిమాలో మహేశ్వరి పాత్రలో నటించి ఒక్కసారిగా మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది మన్మథుడు సినిమాలో మహేశ్వరి పాత్రలో నటించి ఒక్కసారిగా మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. సరిగ్గా 20 ఏళ్ల క్రితం రిలీజైన ఈ సినిమా ద్వారా సిల్వర్ స్క్రీన్ కు హీరోయిన్ గా పరిచయమైంది. తొలి సినిమాలోనే స్టార్ హీరో నాగార్జునతో నటించే ఛాన్స్ కొట్టేసింది. తన బ్యూటీనెస్, యాక్టింగ్, లుక్స్ తో తెలుగు సినీ ప్రేక్షకులను కట్టి పడేసింది. లంగాఓణీలో ఈ అమ్మడి అందాన్ని ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేరు. ఆ తర్వాత ప్రభాస్ తో రాఘవేంద్ర మూవీ చేసింది. కానీ ఆ సినిమా అంతగా మెప్పించలేకపోయింది. అయితే టాలీవుడ్ లో అన్ను చేసింది రెండే రెండు సినిమాలు.. కానీ క్రేజ్ మాత్రం ఓ రేంజ్ లో కొట్టేసింది. చివరగా అన్ను నటించిన సినిమా జై. ఈ కోలీవుడ్ మూవీ తర్వాత అన్ను.. ఒక్క సినిమా కూడా చేయలేదు. మూవీల కోసం లండన్ నుంచి ఇండియా వచ్చిన అన్ను.. మళ్లీ అక్కడికే వెళ్లిపోయి మ్యారేజ్ చేసుకుని సెటిల్ అయిపోయింది.బ్లాస్ట్ అయ్యేలా.. కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో లండన్ కు చెందిన సచిన్ సగ్గర్ ను పెళ్లి చేసుకుంది. అయితే ఆమె ఓ ఫ్యాషన్ డిజైనర్ కావడంతో మ్యారేజ్ అయిన తర్వాత లండన్ లో గార్మెంట్స్ బిజినెస్ స్టార్ట్ చేసింది. ఇక సినిమాలకు దూరమైనా.. సోషల్ మీడియా మాత్రం యాక్టివ్ గా ఉంటోంది. సింగిల్ తోపాటు ఫ్యామిలీ పిక్స్ షేర్ చేస్తుంటోంది. ఇటీవల మన్మథుడు వీడియోను రీక్రియేట్ చేసి షేర్ చేసింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు 20 ఏళ్ల తర్వాత కూడా అన్ను అంతే అందంగా ఉందంటూ రీషేర్ చేశారు. వచ్చే ఏడాది కూడా రెండు వైట్ కలర్ ఫ్లోరల్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్ లో దిగిన పిక్స్ ను తాజాగా షేర్ చేసింది అన్ను. డీసెంట్ శారీలో అందాలు ఆరబోసింది. నడుము వొంపులతో మైమరచి పోయేలా చేస్తోంది. అందానికి ఇమేజ్ గా కనిపిస్తోంది. లుక్స్ తో ఫిదా చేస్తోంది. ప్రస్తుతం అన్ను కొత్త పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జస్ట్ లుకింగ్ ఏ వావ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మళ్లీ తెలుగు సినిమాలు చేయండంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు. అయితే ఇటీవల మన్మథుడు మూవీ రీ రిలీజ్ టైమ్ లోనే ఇంటర్వ్యూతో ఆడియన్స్ ముందుకు వచ్చింది అన్ను.

# ఆ అందం తిరిగొచ్చినట్లేనా..



ఇండస్ట్రీలో ఎంత మంది హీరోయిన్స్ ఉన్నా కూడా అందులో అనుష్కకు ఉన్న క్రేజ్ మాత్రం చాలా డిఫరెంట్‌గా ఉంటుంది అని చెప్పాలి ఇండస్ట్రీలో ఎంత మంది హీరోయిన్స్ ఉన్నా కూడా అందులో అనుష్కకు ఉన్న క్రేజ్ మాత్రం చాలా డిఫరెంట్ గా ఉంటుంది అని చెప్పాలి. బాహుబలి లాంటి సక్సెస్ చూసిన తర్వాత కూడా ఆమె చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తూ ఉండడం విశేషం. అనుష్క ఓకే చెబితే అడ్వాన్స్ ఇవ్వడానికి ఎంతో మంది నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు. ఆమెతో కథలు చెప్పాలి అని చాలామంది దర్శకులు కూడా లైన్లో ఉన్నారు. అయితే అనుష్క మాత్రం ఇప్పుడు రొటీన్ కమర్షియల్ సినిమాలకు పూర్తిగా దూరమవుతోంది. కేవలం డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలే సెలెక్ట్ చేసుకుంటుంది. చిన్న పాత్ర అయినా సరే చాలా డిఫరెంట్ గా ఉండాలి అని ఎలా ఆలోచిస్తోం ది. ఇక అనుష్క బాహుబలి తర్వాత తన మును పటి అందాన్ని కోల్పోయింది అనేలా ఆ మధ్య చాలా రకాల కామెం ట్స్ అయితే వచ్చాయి. బాహుబలి అనంతరం వచ్చిన నుంచి వచ్చిన నిశ్శబ్దం సినిమా ఎలాంటి ఫలితం అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక మళ్ళీ చాలా గ్యాప్ తీసుకుని నవీన్ పోలిశెట్టితో చేసిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మంచి సక్సెస్ అందుకుంది. అందులో కూడా అనుష్క కాస్త బొద్దుగానే కనిపించింది. కాస్త గ్రాఫిక్స్ తో ఆమె లావుగా కనిపించకుండా చేశారు అనేలా కూడా కొన్ని కామెంట్స్ కనిపించాయి. అయితే అనుష్క మునుపటిలా గా అందంగా కనిపించదా అనే సందేహాలు వస్తున్న తరుణం లో ఇప్పుడు ఆమె తదుపరి సినిమాలో చాలా నాజుగ్గా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. లేటెస్ట్ గా ఆమెకు సంబంధించిన ఒక లుక్ కూడా వైరల్ గా మారింది. అందులో అనుష్క ఇంతకుముందు సినిమాల కంటే చాలా అందంగా కనిపిస్తోంది. బరువు కూడా తగ్గినట్లు అనిపిస్తోంది. ప్రస్తుతం అనుష్క కథానర్ అనే ఒక మలయాళం సినిమా చేస్తోంది.